ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
3★★
ఆదివారం 2 జూన్ 2024





కాషాయమయం..

- కొండగట్టులో ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి
- అంజన్నను దర్శించుకున్న లక్షన్నరకు పైగా భక్తులు



ఇరుముడులతో దీక్షాపరులు



కోనేరులో భక్తుల పూజలు



కాలి నడకన కొండగట్టుకు వస్తున్న దీక్షాపరులు

రామ లక్ష్మణ జానకీ జై..బోలో హనుమాన్ కీ... రామ భక్త హనుమాన్ కీ జై..అంటూ హనుమాన్ దీక్షాపరులు, భక్తుల నామస్మరణలతో కొంగట్టు ఆలయ పరిసర ప్రాంతం అంతా మారుమోగిపోయింది. ఆంజనేయ స్వామి సన్నిధిలో శనివారం హనుమాన్ పెద్ద జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జయంతి సందర్బంగా భారీగా తరలివచ్చిన దీక్షాపరులు, స్వాములతో కొండగట్టు కాషాయమయంగా మారింది. కొండపైకి చేరుకున్న స్వాములు మాల విరమణ చేసి ఆంజనేయస్వామిని దర్శించుకుని మొ క్కులు చెల్లించుకున్నారు. హనుమాన్ జయంతి సందర్బంగా ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అరటిపళ్లతో స్వామిని ప్రత్యేంగా అలంకరించారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

అంజన్న దర్శనానికి వస్తున్న భక్తుల కోసం దేవస్థానం తరుపున మజ్జిగ అందజేశారు. కరీంనగర్ డెయిరీ నుంచి 5వేల లీటర్ల మజ్జిగ కొనుగోలు చేయగా డెయిరీ యాజ మాన్యం మరో రెండు వేల మజ్జిగ సరఫరా చేసినట్లు ఈవో చంద్రశేఖర్ తెలిపారు. అలాగే కరీంనగర్‌కు చెందిన భక్తులు వైజంక్షన్ వద్ద మూడు రోజుల పాటు అన్నదానం చేశారు. బొజ్జ పోతన్న ఆలయం నుంచి భక్తులను ఆర్టీసీ ఉచిత బస్సుల ద్వారా కొండపైకి తరలిం చారు. కొండపైన భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక అధికారులు రామకృష్ణ, వినోద్‌రెడ్డి, ఈవో చంద్రశేఖర్, మల్యాల సీఐ నీలం రవి ఇతర అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. ఉత్సవాలు సాఫీగా ముగియడం తో ఊపిరి పీల్చుకున్నారు.

వివరాలు..5 లో



ఎక్కడి చెత్త అక్కడే..!

తాగునీటి కోసం ఇబ్బందులు.. భక్తులకు తప్పని తిప్పలు

కొండగట్టులో జరుగుతున్న హనుమాన్ పెద్ద జయంతి వేడుకల సందర్భంగా కొండపైన అడుగడుగునా భక్తులకు అపరిశుభ్రత దర్శనమిచ్చింది. వందలాది మందిని శానిటేషన్‌కు వినియోగిస్తున్నప్పటికీ ఆలయం ముందు కోనేరుకు వెళ్లే మార్గంలో భక్తుల మధ్య చెత్త ఉండగా నడవడానికి అసౌకర్యా నికి గురయ్యారు. అలాగే ఆలయ పరిసరాల్లోనూ చెత్త కనిపించింది. కోనేరులో దీక్షపరులు వదిలేసిన దుస్తులను వెంట వెంట తీయకపోవడంతో స్నానాల కోసం భక్తులు అసహనానికి గురయ్యారు. కోనేరు మెట్లపైన దుస్తుల కుప్పలతో ఇబ్బందులు పడ్డారు. కోనేరులో నీరు బురదమయంగా ఉండడంతో అనేక మంది షవర్ల కింద స్నానాలు చేశారు. కోనేరుకు వెళ్లే మార్గంలోనే దుస్తుల ట్రాక్టర్ నిలిపి ఉంచడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. తలనీలాలు సమర్పించే చోట కూడా వెంట్రుకలలోనే భక్తులు నడవాల్సి వచ్చింది. ఇక తాగు నీటి కోసం ట్యాంకులు ఏర్పాటు చేసినప్పటికీ ఎండ తీవ్రతతో నీటి కోసం భక్తులు, విధులకు వచ్చిన అధికారులు, సిబ్బంది అల్లాడారు.



మాల విరమణ కోసం వేచి ఉన్న దీక్షాపరులు

శాఖల మధ్య సమన్వయ లోపం

నిలిచిన తహసీల్దార్ నూతన కార్యాలయ భవన నిర్మాణం


కోరుట్ల, జూన్ 1 : రెండు శాఖ మధ్య సమన్వయ లోపంతో నూతనంగా చేపట్టిన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. పట్టణ ప్రజలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్ట ణంలోని ఎస్సారెస్పీ క్యాంపులో తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి గత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 30 ఏళ్ల క్రితం ఎస్సారెస్పీ క్యాంపులోని ఓ భవనంలో తహసీల్దార్ కార్యాలయం ఉండేది. అప్పుడు నక్సలైట్లు కార్యాలయాన్ని ధ్వంసం చేయడంతో అప్ప టి ప్రభుత్వం నూతన కార్యాలయం ఏర్పాటుకు కృషి చేసింది. అప్పుడు పట్టణంలోని ఆదర్శనగర్ ప్రాంతంలో కాలనీ ఏర్పాటు చేస్తుండగా అప్పటి తహసీల్దార్, మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఏర్పాటుకు స్థలం కేటాయించింది. దీంతో భవన నిర్మాణ పనులు చేపట్టారు. కానీ పట్టణ, మండల ప్రజలకు కార్యాలయం దూరం కావడంతో ప్రజలకు అది ఇబ్బందిగా మారింది. దీంతో తహసీల్దార్ కార్యాలయాన్ని పట్టణంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ పెరిగింది. మండల ప్రజలు తహసీల్దార్ కార్యాలయం వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవడంతో కార్యాలయం పట్టణంలోనికి మార్చాలని ఆం దోళనలు పెరిగాయి. విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో అందుబాటులో భవన నిర్మాణ స్థలం కేటాయించాలని భవన నిర్మాణం కోసం అంచనాలు రూపొందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు సుమారు 6.5 గుంటల స్థలం చదును చేయించి హద్దులను ఏర్పాటు చేసి భవన నిర్మాణం కోసం రూ. 1.30 కోట్లతో ప్రణాళికను తయారు చేశారు. ఇందులో మొదటి విడుతగా ఎస్‌డీఎఫ్ నిధులు రూ.30 లక్షలు డిఎంఎఫ్‌టీ నిదుల రూ. 20 లక్షలు చొప్పున జూన్ 14, 2023న టెండర్ ప్రకియ పూర్తికావడంతో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కానీ ఆ స్థలం ఎస్సారెస్పీ శాఖ కు సంబంధించినది కావడంతో అధికారుల అనుమతి లేక ఆ శాఖ వారు అడ్డుకోవడంతో నిర్మాణ పనులు అగిపోయాయి. ఎస్సారెస్పీ స్థలంలో చే పడుతున్న తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని పంచాయ తీరాజ్ అధికారులు కలెక్టర్‌కు లేఖ రాసినా ఇప్పడి వరకు ఎలాంటి అనుమతులు రాకపోవడంతో పనులు నిలచిపోయాయి. రెండు శాఖల అవగాహన లోపంతో మంజూరైన నిధులు ప్రభుత్వానికి తిరిగి వెళ్లకముందే భవన నిర్మాణానికి అధికారులు సహకారం అందించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి అనుమతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



మధ్యలోనే నిలిచిన భవన నిర్మాణ పనులు







జీఎమ్ఆర్ హైదరాబాద్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్

GMR

25/1, స్కిప్ హౌస్, మ్యూజియం రోడ్, బెంగళూరు 560 025.
కన్సెషనర్ యొక్క ప్రమోటర్స్: జీఎమ్ఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్.
CIN U45201KA2009PTC050109

పంతంగి టోల్ ప్లాజా (కి.మీ 60 + 650), కొర్లపహాడ్ టోల్ ప్లాజా (కి.మీ 118 + 250) మరియు చిల్లకల్లు టోల్ ప్లాజా (కి.మీ 205 + 025) ల వద్ద తేది 3 జూన్ 2024 నుండి అమలు చేయబడనున్న టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణకు సంబంధించిన బహిరంగ ప్రకటన.

1. ప్రజానీకానికి అందరికీ ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణకు సంబంధించిన NHAI అనుమతి లెటరు తేది 26.03.2024 ప్రకారం, జాతీయ రహదారి నెం. 9 (కొత్త నెం. 65) యొక్క హైదరాబాద్ విజయవాడ సెక్షన్ కి.మీ 40.00 నుండి కి.మీ 221.500 నకు సంబంధించి, తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి జిల్లా పరిధి లోని పంతంగి టోల్ ప్లాజా (Chainage: km 60 + 650), నల్గొండ జిల్లా పరిధిలోని కొర్లపహాడ్ టోల్ ప్లాజా (Chainage:km 118 + 250) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలోని చిల్లకల్లు టోల్ ప్లాజా (Chainage:km 205 + 025) ల వద్ద వినియోగదారుని ఫీజు యొక్క వార్షిక సవరణ దిగువ తెలిపిన విధంగా తేది 3 జూన్ 2024 నుండి వర్తించును.

(Amount in Rs.)

వాహనం రకం	(60 + 650 కి.మీ)			(118 + 250 కి.మీ)			(205 + 025 కి.మీ)		
	గ్రామం - పంతంగి			గ్రామం - కొర్లపహాడ్			గ్రామం - చిల్లకల్లు		
	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)
కార్, జీపు, వ్యాన్ లేదా లైట్ మోటారు వాహనం	95	145	3200	130	195	4335	110	160	3610
లైట్ కమర్షియల్ వాహనం, లైట్ గూడ్స్ వాహనం లేదా మినీ బస్	150	230	5055	205	310	6880	170	255	5700
బస్ లేదా ట్రక్ (2 యాక్సిల్)	315	470	10455	430	640	14265	355	530	11785
హెచ్‌సిఎమ్/ఇఎమ్‌వి లేదా మల్టీ యాక్సిల్ వాహనం (ఎమ్ఎవి) (3 నుండి 6 యాక్సిల్)	485	725	16155	665	995	22120	545	820	18215
పెద్ద వాహనాలు (7 లేదా మరిన్ని యాక్సిల్స్)	605	910	20225	825	1240	27525	685	1025	22810
టోల్ ప్లాజాకు 20 కి.మీ సరిహద్దు పరిధిలో నివసిస్తున్న మరియు నాన్ కమర్షియల్ ఉద్దేశ్యం ప్రకారం రిజిస్టరు చేసుకున్న స్థానిక కారు/జీపు/వాన్ వాహనాలకు 2024-25 సం॥ నకు గాను రూ. 340/- నెలసరి పాస్ వర్తిస్తుంది.									

2. పైన పేర్కొనబడిన రేట్లు
   i) పంతంగి టోల్ ప్లాజా వద్ద 45.45 కి.మీ రహదారి పొడవు మరియు 51.60 కోట్ల ఖర్చుతో నిర్మించిన 4 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 49.45 కి.మీ పొడవునకు వర్తించబడును.
   ii) కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద 67.130 కి.మీ రహదారి పొడవు మరియు 60.00 కోట్ల ఖర్చుతో నిర్మించిన 5.15 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 72.280 కి.మీ పొడవునకు వర్తించబడును.
   iii) చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద 50.780 కి.మీ రహదారి పొడవు మరియు 62.22 కోట్ల ఖర్చుతో నిర్మించిన 9 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 59.780 కి.మీ పొడవునకు వర్తించబడును.
3. పైన పేర్కొన్న టోల్ ప్లాజాల వద్ద దిగువ తెలిపిన రాయితీలు వర్తింపబడును.
   i) తిరుగు ప్రయాణానికి సంబంధించి టికెట్ కొనుగోలు చేసిన సమయం నుండి 24 గంటల సమయం వరకు అన్ని రకాల వాహనాలకు రుసుములో 25% మినహాయింపు వర్తించును.
   ii) నెలసరి పాస్ తీసుకున్న వాహన దారులు పాస్ ధర చెల్లించిన దగ్గర నుండి ఒక్క నెలలో 50 లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ట్రిప్పులు వాడుకునే అన్ని రకాల వాహనాలకు రుసుములో 33% మినహాయింపు వర్తించును.
   iii) టోల్ ప్లాజా కు 20 కి.మీ పరిధిలో నివసిస్తూ నాన్ కమర్షియల్ ఉద్దేశ్యం ప్రకారం రిజిస్టరు చేసుకున్న స్థానిక వాహనాలకు ఒక్క కాలెండరు నెలకు నెలసరి పాస్ రేటు రూ. 340/-
4. టోల్ రుసుము మినహాయింపు ఇచ్చిన వాహనాల యొక్క లిస్టు తేది: 06.06.2012 న ఫీ నోటిఫికేషన్‌లో ఇవ్వబడింది.
5. పరిమితికి మించి బరువు కలిగిన వాహనాలపై పది రెట్లు అదనపు ఫీజు వర్తించును మరియు అదనపు బరువు ను తీసివేసిన తరువాతే రహదారిపై సదరు వాహనమును అనుమతించబడును.
6. తేది: 09.10.2009 నాటి కన్సెషన్ అగ్రిమెంట్ ప్రకారం కన్సెషన్ పిరియడ్ 2035 సం. వరకు కొనసాగబడును. కన్సెషన్ అగ్రిమెంట్ కాల పరిమితి పూర్తి అయిన పిమ్మట టోల్ ఫీజు 40% కు తగ్గించబడును.
7. తేది:06.06.2012 న గెజిట్‌లో ప్రచురించబడిన ఫీ నోటిఫికేషన్,తేది 26.03.2024 న NHAI చే అనుమతి పొందిన టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణ రేట్లకు సంబంధించిన లెటరు మరియు కన్సెషన్ అగ్రిమెంట్ యొక్క ఇతర నిబంధనలకు http://nhtis.org ను చూడగలరు.
8. ఏదైనా సమాచారం/ ఫిర్యాదులు/సలహాల నిమిత్తం ఈ దిగువ తెలిపిన పేరు మరియు చిరునామాలో సంప్రదించగలరు:

	కన్సెషనర్	ఇండిపెండెంట్ ఇంజనీర్	NHAI యొక్క PIU
ప్రతినిధి పేరు	శ్రీ. కెవియస్‌యస్ శ్రీకాంత్	శ్రీ. వి.ఎస్.ఎస్. సాయికుమార్ సీతంశెట్టి	శ్రీ. పి. నాగేశ్వర రావు
చిరునామా	మేస్సర్స్. జివిఎమ్ఆర్ హైదరాబాద్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేస్ ప్రై. లి. టోల్ ప్లాజా - 2, కి.మీ 118+250, కొర్లపహాడ్ గ్రామం కేతెపల్లి మండలం నల్గొండ జిల్లా తెలంగాణ - 508 211.	మేస్సర్స్. ఆర్వీ అసోసియేట్స్ ఇం.నం. 1-2-270-103/B/7, 1వ అంతస్తు, కృష్ణానగర్ కాలనీ, రోడ్ నం. 03, సూర్యాపేట్, తెలంగాణా - 508213.	నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవే) ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, 25ఎ అండ్ 28ఎ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ), కాలేజ్ పార్క్ క్యాంపస్ రోడ్ నం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034, తెలంగాణ.
మొబైల్ నెం:	+ 91-7318082840	+ 91-8121003908	+91-9437037066

a) గెజిట్ల నెం.జి ఎస్ ర్ (298E): ఫాస్టాగ్ లేని మరియు చెల్లుబాటే కానీ వాహనములు ఫాస్టాగ్ లైన్ లోకి ప్రవేశించిన ఎడల , ఆ వాహన వర్గానికి చెల్లుబాటు అయ్యే రెండింతల రుసుము చెల్లించవలెను. ఫీ రూల్ 4 యొక్క ఫీ సబ్ రూల్ (2) ప్రకారము.
b) NHAI/12013/CO/2019-20/147464: భారతదేశం మొత్తంలో టోల్ చెల్లింపుల కోసం ఫాస్టాగ్ మరింత చొచ్చుకుపోవడం మరియు విస్తృతంగా ఉపయోగించడాన్ని ప్రారంభించడానికి, రిటర్న్ ఛార్జీల తగ్గింపు వంటి టోల్ ప్లాజాపై వర్తించే అన్ని రాయితీలు/ తగ్గింపు, స్థానిక మినహాయింపు ఫాస్టాగ్ ద్వారా మాత్రమే చెల్లించే టోల్ చెల్లింపులకు పరిమితం చేయబడుతుంది.

ఎరువులు, విత్తనాల దుకాణాల తనిఖీ



ధర్మపురిలో ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఏవో

ధర్మపురి, జూన్ 1: ధర్మపురి మండలంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయాధికారి ముక్తేశ్వర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాల్లో స్టాక్ రిజిష్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణాల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఏఈవో గంగలక్ష్మి, ఆర్‌ఐలు వెంకటేష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంలో శనివారం విత్తన దుకాణాలను అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఏవో ముక్తేశ్వర్, తహసీల్దార్ ఖయ్యూం, పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్, విత్తన నిల్వలను పరిశీలించారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలి

జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్

జగిత్యాలరూరల్, జూన్ 1 : వ్యాధులు దరిచేరకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రజలు వ్యాధినిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించు కోవాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం జగిత్యాల రూరల్ మండలంలోని హబ్సీపూర్ గ్రామంలో నిర్వహించిన ముందస్తు వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఉపవైద్యాధికారి వ్యాధినిరోధక టీకాలు వేసుకోవడం ద్వారా ప్రమాదకరమైన వ్యాధులు దరిచేరవని ఆయన తెలిపారు. ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది రాజసులోచన, శ్రీలత, సుజాత, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

TO-LET

కరీంనగర్‌లోని కలెక్టర్ ఆఫీస్ రోడ్‌లో HDFC బ్యాంక్ ప్రక్కన 1250Sq.Fts N/E ఫేసింగ్ 1st Floor లో గల 4 షటర్స్ షాప్స్, ఆఫీసులకు, కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును. సెల్ : 99497 57675
AJK-185909

PLOTS FOR SALE

★ KUDA Layout Plots for Sale & Independent Houses for Sale. Near Gorrekunta, Potharajpally, Warangal, Contact : Srikanth : 7013397258, 8328168015
AJW-188099

PLOTS FOR SALE

★ KUDA Layout Plots for Sale & Independent Houses for Sale. Near KITS College, Erragattu Gutta, Ambala Road, Contact : Srikanth : 7013397258, 8328168015
AJW-188100

EDUCATION

★ ఓపెన్ 10th, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ, అక్టోబర్ పరీక్షలతో 100% పాస్ గ్యారంటీతో పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ఫైన్‌తో లాస్ట్ డేట్ 3/6/2024. ఫోన్ : 8019383310
AJH-002342

ADMISSIONS OPEN 2024-25

MLT / MPHW (F) / (ANM) / ACP / CSE / Elg: SSC Pass. DMLT / DMPHA (M) / D.O.A / D.M.IT / DMST / DANS / D.R.G.A / Elg: Inter any group or Diploma any Pass. SAGAR PARAMEDICAL COLLEGE, JAGITYAL, Cell No: 9515985530, KARIMNAGAR, Cell No: 99639 37007 / 81793 29761
AJK-185932

CHANGE OF NAME

★ I , MUNDEL RAKHEE, W/O. MUNDEL RAMCHANDERA, R.O. H.NO. 1-5-83, KAMAN CHOWRASTHA, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS " MUNDEL RAKHI " W/O. MUNDEL RAMCHANDER.
AJK-15508

CHANGE OF NAME

★ I , RAMCHANDERA, S/O. MUNDEL VISHNU PRAKASH, R/O.H.NO.1-5-83, KAMAN CHOWRASTHA, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS " MUNDEL RAMCHANDER " S/O. MUNDEL VISHNU PRAKASH
AJK-15508

CHANGE OF NAME

★ I , KUMMARI RAVI, S/O. KUMMARI GANGARAM, R/O.H.NO. 1-42/A, KATHALAPUR, JAGITIAL. HAVE CHANGED MY NAME AS " MAMIDIPALLI RAVI " S/O. MAMIDIPALLI RAJAGANGARAM.
AJK-15508

CHANGE OF NAME

★ I , KUMMARI LALITHA, W/O. KUMMARI RAVI, R/O.H.NO. 1-42/A, KATHALAPUR, JAGITIAL. HAVE CHANGED MY NAME AS " MAMIDIPALLI LALITHA " W/O. MAMIDIPALLI RAVI.
AJK-15508

పాస్‌పోర్ట్ పోయినది

★ పల్లె శ్రీనివాస్ రెడ్డి, తండ్రి: యెల్లారెడ్డి, ఇ.నెం. 1-24, గ్రామం ఊటూరు, మం: మానకొండూర్, జిల్లా: కరీంనగర్ తేది: 29-05-2024 నేను కరీంనగర్‌లోని భగత్‌నగర్ నుండి గీతాభవన్‌కు వస్తున్న ప్రయాణ సమయంలో నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెం. T 954745, జారీ చేసిన తేది: 24-03-1995 దొరికిన వారు సంప్రదించ: 9849492274
AJK-15509

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

బద్దెనపల్లిలో రోడ్డు ప్రమాదం

- నలుగురికి తీవ్రగాయాలు

తంగళ్లపల్లి, జూన్ 1: తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామ శివారులో ఆటో, ద్విచక్రవాహనం ఢీకొనడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కల్వాపూర్ గ్రామానికి చెందిన చిట్యాల గణేష్ (35) కుటుంబ సభ్యులతో కలిసి మాల విరమణ కోసం కొండగట్టుకు వెళ్లారు. తిరిగి ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణం కాగా బద్దెనపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. దీంతో పూజ (22), జశ్వంత్ (16), ఆటో డ్రైవర్ రాకేష్ 19, మధు (20) తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108 వాహనంలో అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున 70ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,1.35,3.10,5.50,8.25,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20,1.10,4.15,7.15,7.30,10.15
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20,1.25,4.30,7.35,10.40
INOX జీవీకేఎమ్ - మదీనగూడ 10.10,1.15,4.20,7.25,10.30
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.20,1.25,4.30,7.35,10.40
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.35,4.40,7.45,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,4.40,7.35,10.55
శాంతి శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,1.50,8.00,11.00
సినిమాస్ - బాలానగర్ 10.20,1.20,4.20,7.20,10.20
సినిమాస్ - చందానగర్ 10.20,1.20,4.20,7.20,10.20
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సుధా - శాలిబండ	శాంతి శివాని - దిల్‌సుఖ్‌నగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	సినిమాస్ - బాలానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - చందానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్	షా షహెన్‌షా - చింతల్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి				మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జగదాంబ - ఘట్‌కేసర్ | కుమార్ 70 - కాచిగూడ | రామకృష్ణ 70 - అబిడ్స్ | ఆరాధన 70 - తార్నాక | రంగ 70 - జీడిమెట్ల | సాయిపూజ 70 - సూరారం
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ | సంపూర్ణ 70 - వనస్థలిపురం | సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ | మహేశ్వరి 70 - మహేశ్వరం

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 సోమ - మల్లాపూర్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	శాంతి శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP		



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

జగదాంబ - ఘట్‌కేసర్	కుమార్ ఎ/సి - కాచిగూడ	సంపూర్ణ 70 - వనస్థలిపురం	స్వప్న 35ఎంఎం - కాటెదాన్
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్	వెంకటరమణపద్మావతి - కాచిగూడ	రంగ 70ఎంఎం - జీడిమెట్ల	సాయిపూజ 70 - సూరారం
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్	రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్	ఆరాధన 70ఎంఎం - తార్నాక	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్	సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్	మహేశ్వరి 70ఎంఎం - మహేశ్వరం

(same multiplex list as above) MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15 | ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00 | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.40am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.45pm	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.15pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.40pm	సినిమాస్ - చందానగర్ 10.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35pm	PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 10.20pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,7.25	సినీటౌన్ - మియాపూర్ 5.10pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.55pm	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.35pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.10pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.10pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.50pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.45pm
PVR గలేరియా - పంజాగుట్ట 8.00pm	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm	మంత్రామాల్ - అత్తాపూర్ 2.00pm	సినిమాస్ - బాలానగర్ 10.50pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.05pm			జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,4.45

SREE SREENIVASA SCREENS RELEASE

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి (Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound) 11.30,2.45,6.30,9.45 | కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,9.30
టివోలి - సికింద్రాబాద్ 2.00,10.00 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.20,7.30 | తాళ్లూరి - ఇసిఐఎల్ 11.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.40,3.55,8.30,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.40,10.40
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.30,1.15,7.15,10.20	మంత్రామాల్ - అత్తాపూర్ 4.50,10.35
	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.55,10.00
	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.35,4.25,7.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40,7.50	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25,10.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.25,7.40,10.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.45,7.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 2.00,8.05	ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 2.00,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 2.30,10.45	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.35pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05,7.50	శాంతి శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.20,8.05	సినిమాస్ - బాలానగర్ 2.10,8.00
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.45pm	సినిమాస్ - చందానగర్ 2.10,8.00
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.50,10.30	సినీటౌన్ - మియాపూర్ 1.00pm
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 1.20,7.25	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00,7.50	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.15pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 4.50,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 2.45pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20,7.10,10.10	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 4.30pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,7.50,10.50	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,4.00,8.00
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45,10.20	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30,7.25
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.15,8.00	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.30,10.30

కాంగ్రెస్ సర్కారు ఏర్పడ్డాకే..
తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు ఉంది

- గడచిన దశాబ్దం.. ఓ విషాదం: హరగోపాల్
- గత సర్కారు సాగును పట్టించుకోలేదు: కోదండరాం

రాజేంద్రనగర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు అనిపిస్తోందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. రాష్ట్రంలో గత దశాబ్దం ఒక విషాదంగా మిగిలిపోయిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం(పీజేటీఎస్ఏయూ) తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం(టాసా), వర్సిటీ బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హరగోపాల్ మాట్లాడారు. ఈ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ కార్యదర్శులకు విశ్వవిద్యాలయాల బాధ్యతలను అప్పగిస్తే వారేం చేయగలుగుతారని ప్రశ్నించారు. వ్యవసాయ పరంగా తెలంగాణ అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నా గత ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయలేదని ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. తెలంగాణకు విత్తన భాండాగారం అనే పేరున్నప్పటికీ సన్న, చిన్న కారు రైతులకు మేలు చేసేలా గత ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్యలు, సంప్రదింపులకు తలుపులు తెరవడం హర్షణీయమని అన్నారు.

ఆ పట్టణాల పేర్లు కూడా మార్చాలి

- బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయంటూ రాష్ట్ర ప్రభుత్వ లోగోను మార్చిన రేవంత్ సర్కార్ అవే ఆనవాళ్లతో కొనసాగుతున్న కొన్ని పట్టణాలు, జిల్లాల పేర్లు కూడా మార్చాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పేరును ఎదులాపురంగా, నిజామాబాద్‌ను ఇందూరుగా, జహీరాబాద్‌ను పెద్దెక్కిలిగా, కరీంనగర్‌ను ఎలగందలగా, సికింద్రాబాద్‌ను లష్కర్ లేదా ఉల్వులుగా, మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా, మహబూబాబాద్ పేరును మానుకోటగా మార్చి తెలంగాణ సంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, వారి తల్లి, తండ్రి లేదా భార్యకు ప్రతినెలా రూ. 25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్, ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నాగేంద్రరావు పదవీ కాలాన్ని పొడిగించొద్దు

- నల్ల బ్యాడ్జీలతో నీటి పారుదల ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ(ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, క్వాలిటీ కంట్రోల్) బి.నాగేంద్రరావు పదవీ కాలాన్ని ఆర్నెళ్ల పాటు పొడిగిస్తూ వెలువరించిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు, అధికారులు నిరసన తెలిపారు. శనివారం వీరంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పదవీ విరమణ చేసిన వారిని సలహాదారులుగా, ఓఎస్డీలుగా నియమించుకుంటే తమకెలాంటి అభ్యంతరం లేదని.. కేడర్ పోస్టుల్లో నియమించడం వల్ల సర్వీసులో ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, పదోన్నతుల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని ఉద్యోగులు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీఎంవో ఈ మెయిల్‌కు వినతి పత్రాలను పంపించారు. ఈ నెల 7 నుంచి ఈఎన్‌సీ సర్వీసు పొడిగింపుపై నిరసనలు ముమ్మరం చేయాలని సంఘాలు నిర్ణయించాయి. మరోవైపు పదవీ విరమణ చేసిన వారి సర్వీసును పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, చక్రధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్‌లు సీఎంకు వినతి పత్రం అందించారు.

ఏసీబీ దర్యాప్తు.. మరింత లోతుగా!

గొర్రెల డబ్బులు పంచుకున్నది అధికారులు, ప్రైవేటు వ్యక్తులేనా? రాజకీయ నేతల ప్రమేయం ఉందా?

- 700కోట్ల అక్రమాలపై త్వరలో నివేదిక
- రాంచందర్, కల్యాణ్ కస్టడీకి కోర్టులో పిటిషన్ వేయాలని ఏసీబీ యోచన

హైదరాబాద్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): గొర్రెల పంపిణీ పథకంలో భారీగా అక్రమాలు జరిగిన విషయం వెలుగులోకి వస్తుండడంతో.. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరపాలని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) భావిస్తోంది. సుమారు రూ.4 వేల కోట్లు ఖర్చు చేసిన ఈ పథకంలో ప్రాథమిక దర్యాప్తులోనే రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. లోతుగా దర్యాప్తు జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని యోచిస్తోంది. ఈ మేరకు ఇప్పటివరకు జరిపిన దర్యాప్తు, ఎవరెవరి ప్రమేయం ఎంతవరకు ఉంది అనే వివరాలతో ప్రభుత్వానికి త్వరలో ప్రాథమిక నివేదిక అందజేసి.. తదుపరి దర్యాప్తునకు అనుమతి కోరనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2015లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించి వేలాది మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అయితే గొర్రెల పంపిణీకి సంబంధించిన బిల్లుల చెల్లింపులో అక్రమాలు జరిగాయంటూ ఆంధ్రప్రదేశ్ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు తొలుత కేసు నమోదు చేశారు. ఆ తరువాత ప్రభుత్వ ఆదేశం మేరకు ఏసీబీ రంగంలోకి దిగింది. అయితే రూ.2.10 కోట్ల అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేపట్టగా.. ఏకంగా రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలింది. ప్రైవేటు వ్యక్తులు, దళారులు, ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టుతో మొదలై మాజీ మంత్రి ఓఎస్డీ, టీఎస్ఎల్‌డీఏ సీఈవోను అరెస్టు చేసేదాకా వెళ్లింది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 12 మంది అరెస్ట్ కాగా.. శుక్రవారం అరెస్టయిన తెలంగాణ స్టేట్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈవో సబావత్ రాంచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాజీ ఓఎస్డీ జి.కల్యాణ్‌కుమార్‌లు కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. వీరిని ప్రశ్నిస్తే మరిన్ని అక్రమాలు, మరికొందరి పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. పరిమిత అధికారం ఉన్న రాంచందర్, కల్యాణ్‌లే ఇదంతా చేశారా? లేక వారి వెనక ఎవరైనా రాజకీయ నాయకుల ప్రమేయం ఉందా? అనే కోణంలో విచారించాలని యోచిస్తున్నారు. ఇందుకోసం.. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వీరిద్దరిని కోర్టు అనుమతితో తమ కస్టడీకి తీసుకునేందుకు ఏసీబీ ప్రత్యేక కోర్టులో వచ్చేవారం పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు వ్యక్తుల్లో మొహిదొద్దీన్, ఆయన కుమారుడిని ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పశుసంవర్ధక శాఖలో ఫైళ్ల మాయంపై కూడా ఆరా తీయనున్నట్లు సమాచారం.



కేసుల వివరాల సేకరణ..

గత ప్రభుత్వ హయాంలో జరిగిన గొర్రెల పంపిణీపై అప్పట్లో పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. ఒక్కో యూనిట్‌లో నిర్దేశించిన జీవాల కంటే తక్కువగా ఇవ్వడం, ఇచ్చిన వెంటనే ఫొటోలు తీసుకుని వెనక్కి తీసుకెళ్లడం, ఇలా అనేక అక్రమాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ఆయా పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను ఏసీబీ అధికారులు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. వీటిలో.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో 21 మందికి గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి. వీరిలో 11 మందికి 2021 ఏప్రిల్ 10న ఏపీలోని గుంటూరు జిల్లా మాచర్ల నుంచి 11 యూనిట్ల గొర్రెలు తీసుకొచ్చారు. గొర్రెల కొనుగోలు కోసం ఏపీకి వెళ్లిన అధికారులతో అక్కడి దళారీ ఒకరు రీ- సైక్లింగ్‌కు ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బావుపేట శివారులో గొర్రెలను దించి.. ఒక్కో యూనిట్‌కు రూ.72,500 చొప్పున లబ్ధిదారులకు చెల్లించి.. అధికారుల ధ్రువీకరణ అనంతరం తిరిగి అదే వాహనంలో గొర్రెలను ఏపీకి తీసుకెళ్తుండగా హసన్‌పర్తి పోలీసులు అడ్డుకొని కేసు నమోదు చేశారు. ఇక జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన గొల్ల కురుమలకు ఏపీలోని ప్రకాశం జిల్లా ఒంగోలు, గుంటూరు జిల్లాలోని పిడుగురాళ్ల, వినుకొండ నుంచి గొర్రెలను తీసుకొచ్చి.. లబ్ధిదారులతో ఫొటోలు దిగి, ఒక్కొక్కరికి రూ.70 వేలు చేతిలో పెట్టి.. అదేరోజు సాయంత్రం గొర్రెలను తిరిగి తీసుకెళ్లారు.

మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేసినా..

2021 జనవరి 21న జగిత్యాల జిల్లాలో సాక్షాత్తూ అప్పటి పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేసిన యూనిట్లలో కూడా గోల్‌మాల్ జరిగింది. 21 గొర్రెలకు బదులుగా.. 13-16 గొర్రెలు మాత్రమే ఇచ్చి దోకా చేశారు. మొదటి విడతలో అప్పటి ప్రభుత్వం 3.50 లక్షల యూనిట్లు పంపిణీ చేయగా... అత్యధిక యూనిట్ల పంపిణీలో ఇదే తరహాలో దందా జరిగింది. ఈ గొర్రెల దందాలో కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర పశుసంవర్ధకశాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, బ్రోకర్లు.. భాగస్వాములైనట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలోని గొల్ల కురుమలకు రూ.75 వేలు చేతిలో పెట్టి.. యూనిట్లు కాజేసిన సంఘటనలు, గొర్రెలతో లబ్ధిదారుల ఫొటోలు తీయించి, వాహనాల్లో తీసుకెళ్లి, రైతులతో అగ్రిమెంటు చేసుకొని, మళ్లీ అవే వాహనాల్లో తిరిగి జీవాలను తీసుకెళ్లిన ఉదంతాలు కోకొల్లలుగా జరిగాయి. 20 గొర్రెలు, ఒక పొట్టేలుకు బదులుగా... చిన్న పిల్లలు, నాణ్యతలేని గొర్రెలు, రోగాల బారిన పడిన జీవాలను కూడా రైతులకు అంటగట్టారు. గొర్రెల రీ- సైక్లింగ్ అక్రమ రవాణాపై అప్పట్లో కేసులు కూడా నమోదయ్యాయి. రాష్ట్ర పశుసంవర్ధక శాఖకు చెందిన 24 మంది అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. కొందరు అధికారులను సస్పెండ్ చేశారు. మరికొందరిని ప్రొక్యూర్మెంట్ బాధ్యతల నుంచి తప్పించారు. అప్పుడు జరిగిన అక్రమాలన్నింటిపైనా ఇప్పుడు ఏసీబీ అధికారులు పూర్తి ఆధారాలతో దర్యాప్తు జరుపుతున్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వారిపై ఫిర్యాదు..

రూ.వందల కోట్ల అక్రమాల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాంచందర్‌ను ఆయన కార్యాలయంలో ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకునేందుకు వెళ్లిన సమయంలో హైడ్రామా చోటు చేసుకుంది. శుక్రవారం తన కార్యాలయానికి వచ్చిన ఏసీబీ అధికారులకు సహకరించేందుకు రాంచందర్ నిరాకరించారు. చివరికి తమ వద్ద ఉన్న ఆధారాలను చూపించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఏసీబీ అధికారుల వెంట బయలుదేరారు. అయితే అదే సమయంలో కొందరు సిబ్బంది రాంచందర్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ ఏసీబీ అధికారుల విధులకు ఆటంకం కలిగించారు. దీంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమవుతున్నారు. అత్యంత కీలకమైన కేసు కావడంతో ఎక్కడ, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం లేకుండా, ప్రతిదీ పక్కాగా, చట్టప్రకారం ముందుకెళ్లాలని దర్యాప్తు అధికారులు నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నందున.. ఈ తరహా ఇబ్బందులకు ఆస్కారం లేకుండా కూడా ఈ ఫిర్యాదు ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారు.

మమ్మల్నెందుకు పిలవలేదు!

- సీఎం రేవంత్‌కు బండి సంజయ్ ప్రశ్న
- ట్యాంపింగ్ వివాదంపై సీబీఐ విచారణ కోరాలంటూ సీఎంకు లేఖ



న్యూఢిల్లీ, హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల కోసం కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బీజేపీ నేతలను ఎందుకు ఆహ్వానించలేదో చెప్పాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు పూర్తిస్థాయిలో మద్దతునిచ్చిన పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. ఢిల్లీలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. బిల్లు ఆమోదం పొందే సమయంలో కేసీఆర్ సభలో లేరని, బిల్లుకు ఓటు కూడా వేయలేదని అన్నారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలను ఆపేందుకు బీజేపీ నేత సుష్మా స్వరాజ్ కృషి చేశారని సంజయ్ చెప్పారు. ఆనాటి ఆత్మహత్యలకు సోనియా, కాంగ్రెస్ పార్టీలే కారణమని ఆరోపించారు. గతంలో రేవంత్ కూడా సోనియాను బలిదేవత అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్‌ను ఆహ్వానించడానికి ఉత్సాహం చూపిన రేవంత్ బీజేపీ నేతలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనానికి కేసీఆర్ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రత నేపథ్యంలో దానిపై సీబీఐ విచారణ కోరాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కేంద్రానికి లేఖ రాసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసుతో తెలంగాణ ప్రతిష్ఠ మసకబారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోకి సీబీఐ ప్రవేశాన్ని నిషేధిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సంజయ్ శనివారం సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ పెద్దలు అధికార పార్టీ సహ ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను మంట కలిపారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ ప్రాత ఉందని వెలుగు చూసినా కనీసం నోటీసులు ఇవ్వకపోవడాన్ని చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల తీరుపై అనుమానాలు కలుగుతున్నాయన్నారు.

పోలింగ్ సరళిపై బీజేపీ నేతల సమీక్ష

లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ ముఖ్యనేతలు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ఇంచార్జి అభయ్ పాటిల్, సంస్థాగత రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, ఎంపీ కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, ఎన్.రాంచందర్‌రావుతో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జులు, ఎంపీ అభ్యర్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిపై సమీక్షించారు. అభ్యర్థుల అభిప్రాయాలను, ప్రచారం సందర్భంగా పార్టీ శ్రేణుల పనితీరును అభయ్‌పాటిల్ అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికను జాతీయ నాయకత్వానికి నేడో, రేపో అందించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

శ్రీ ఆంజనేయం



ఆలయ ఆవరణలో భక్తులు

- కొండగట్టు అంజన్నకు భక్తజన హోరతి
- స్వామివారిని దర్శించుకున్న లక్షన్నరకు పైగా భక్తులు
- ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి

కిక్కిరిసిన దీక్ష విరమణ మండపం

వేలాదిగా తరలివచ్చిన అంజన్న దీక్షాపరులతో కల్యాణ కట్టలో ఏర్పాటు చేసిన దీక్ష విరమణ మంటపం కిక్కిరిసింది. మాల విరమణ ఏర్పాట్లను ఆలయ అధికారులు, పోలీసులు పర్యవేక్షించారు. మాల విరమణ చేసిన భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. జయంతి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.





స్వామివారి దర్శనానికి క్యూలైన్‌లో వస్తున్న భక్తులు

మల్యాల, జూన్ 1: కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో శనివారం హనుమాన్ పెద్ద జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జయంతి సందర్భంగా తరలివచ్చిన భక్తజన కోటితో కొండగట్టు కిక్కిరిసింది. శుక్రవారం అర్ధ రాత్రి నుంచి శనివారం వరకు రామ లక్ష్మణ జానకీ జై.. బోలో హనుమాన్ కీ.., రామ భక్త హనుమాన్‌కీ జై.. అనే అజన్న దీక్షాపరుల సంకీర్తనలు కొండగట్టు క్షేత్రం మార్మోగిపోయింది. దీంతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో పులకించాయి. కొండపైన ఎటు చూసినా రామనామ సంకీర్తనలతో కొండంతా మార్మోగింది. లక్షలాదిగా తరలివచ్చిన అంజన్న దీక్షాపరులు, భక్తులు నృత్యాలతో శ్రీరామ భక్తుడు హనుమంతుడిని తమ సంకీర్తనలతో కొలిచారు. రామదండును తలపించేలా శుక్రవారం రాత్రి నుంచి వచ్చిన దాదాపు లక్షకు పైగా వచ్చిన అంజన్న దీక్షాపరులతో కొండంతా కిక్కిరిసిపోగా కొండగట్టు క్షేత్రం కాషాయ వర్ణాన్ని పులుముకుంది. రామనామ స్మరణలతో హోరెత్తింది. 41, 21, 11 రోజుల దీక్ష బూనిన అంజన్న దీక్షాపరులు కొండపైకి చేరుకుని, మాల విరమణ కోసం ఏర్పాటు చేసిన కల్యాణ కట్టలో దీక్షలు విర మించారు. ఘాట్‌రోడ్డు, మెట్లదారి జేఎన్‌టీయూ మార్గం గుండా రామదండును తలపించేలా వచ్చిన దీక్షాపరులతో కొండంతా భక్తజన సాగరంగా మారింది.



దీక్షాపరుల పాదయాత్ర

- **ఘనంగా హనుమాన్ జయంతి**

కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతియేటా వైశాఖ బహుళ దశమి సందర్భంగా నిర్వహించే పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా అంజన్న సన్నిధిలో ఉదయం మూడు గంటలకు తిరుమంజనం, ద్రావిడ ప్రబంధ పారాయణములు, విశేష అభిషేకం, తులసీ అర్చన, శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రాలంకరణ, సహస్ర నాగవల్లి, అర్చన, హోమం, మహా పూర్ణాహుతితో పాటు ఊయల సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాలలో త్రైయాహ్నిక, త్రికుండాత్మక యజ్ఞాలను వేద పండితులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండుగ ప్రత్యేక అధికారులు రామకృష్ణ, వినోద్‌రెడ్డి, ఆలయ ఈవో చంద్రశేఖర్, ఆలయ స్థానాచార్యులు తిరు క్కోవెల కపీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేందర్ ప్రసాద్, రఘు, ఉపప్రధానార్చకులు చిరంజీవ స్వామి, మారుతీ ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

- **అంజన్నను దర్శించుకున్న విప్, ఎమ్మెల్యేలు**

కొండగట్టులో జరుగుతున్న పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి, పెద్ద పల్లి ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, విజయరమణారావు అంజన్న దర్శిం చుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైదరాబాద్‌కు చెందిన పద్మశాలి సంఘ ప్రతినిధులు తయారు చేసిన పట్టువస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. అనంతరం యాగశాలలో జరుగుతున్న త్రికుండాత్మక యాగంలో పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



కొండగట్టుకు తరలివస్తున్న హనుమాన్ దీక్షాపరులు



మాల విరమణ చేస్తున్న హనుమాన్ దీక్షాపరులు



కొండపైన భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న సేవకులు



కోనేరులో స్నానాలు ఆచరిస్తున్న హనుమాన్ దీక్షాపరులు



స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

ఎస్సీ విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు

- స్టడీసర్కిల్‌లో మరో నెల రోజుల పాటు ఉచిత శిక్షణ



వినతిపత్రం అందిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

కరీంనగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): డీఎస్సీ-2024, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. కరీంనగర్, జగిత్యాలలోని తెలంగాణ ఎస్సీ స్టడీసర్కిల్‌లో డీఎస్సీ-2024, ఇతర పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మరో నెల రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాకుండా వసతి సౌకర్యం కూడా కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెద్దఎత్తున ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసేందుకు డీఎస్సీ-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. డీఎస్సీ-2024తోపాటు పోటీపరీక్షలకు దరఖాస్తు చేసుకున్న ఎస్సీ విద్యార్థులకు ప్రభుత్వం ఎస్సీ స్టడీసర్కిల్‌లో రెండు నెలల నుంచి ఇస్తున్న ఉచిత శిక్షణ మే 31తో ముగిసింది. జూలై 17 నుంచి 31వ తేదీ వరకు డీఎస్సీ-2024 నిర్వహిస్తున్నందున ఉచిత శిక్షణ గడువును పొడగించాలని విద్యార్థులు ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కోరడంతో ఆయన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో విద్యార్థులకు మరో నెలరోజులపాటు ఉచితశిక్షణ, వసతి కల్పిస్తుందని లక్ష్మణ్‌కుమార్ తెలిపారు.

పాము కాటుకు చిన్నారి మృతి

పెద్దపల్లిటౌన్, జూన్ 1: పాము కాటుతో చిన్నారి మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పట్టణంలోని సాగర్ రోడ్డుకు చెందిన నిట్టూరు వైష్ణవి (11) దాహం వేసి ఫ్రిజ్ వద్దకు వెళ్ళి నీళ్లు తాగింది. కాలుకు నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఎలుకలు కాటువేశాయని భావించారు. పరిస్థితి విషమించడంతో ఆస్పత్రికి తరలించారు. పాముకాటుకు గురైందని వైద్యులు నిర్ధారించడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలిస్తుండగా మార్గంమధ్యలో చిన్నారి మృతి చెందింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ..

ధర్మారం, జూన్ 1: మండలంలోని నర్సింహులపల్లి గ్రామానికి చెందిన రాంపెల్ల వినోద(54) అనే మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 25న తల నొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. శనివారం చికిత్స పొందుతూ ఆమె మృతి చెందిందని ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

వడదెబ్బతో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ధర్మారం, జూన్ 1: మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి వడదెబ్బతో మృతిచెందాడు. అతడి వయస్సు 35 ఉంటుందని, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, నల్లని గీతల ఫుల్ హాండ్స్ షర్టు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఎవరైన గుర్తు పట్టినట్లైతే ఈ క్రింది నంబర్లు ఎస్సై 8712656508, సీఐ 8712656505, ఏసీపీ 8712656507 సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

- **గర్షకుర్తిలో వృద్ధురాలు..**

గంగాధర: గంగాధర మండలం గర్షకుర్తికి చెందిన వృద్ధురాలు వడదెబ్బతో శనివారం మృతి చెందింది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గర్షకుర్తికి చెందిన చిందం అన్నవ్వ(86) రేకుల షెడ్డులో ఉంటుంది. ఎండ వేడికి శుక్రవారం రాత్రి వాంతులు చేసుకుని శనివారం ఉదయం మృతి చెందింది.

నాటుసారా పట్టివేత

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 1: గోదావరిఖని ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని శనివారం ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్నారు. నాటుసార తరలిసున్నారనే సమాచారం మేరకు కాలనీలోని మార్కెట్ సమీపంలో కోర మాన్య అనే వ్యక్తిని తనిఖీ చేయగా, నాలుగు లీటర్ల నాటుసార లభ్యమైంది. కోరమాన్యపై కేసు నమోదు చేసినట్టు ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు.

జీవన్‌రెడ్డి గెలుపుకోసం ముడుపులు

మెట్‌పల్లి రూరల్, జూన్, 1 : హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలని మండలంలోని బండలింగాపూర్ గ్రామ శివారులోని శ్రీగండి హనుమాన్ ఆలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి ముడుపులు కట్టారు. శనివారం ఆలయంలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులతో కలిసి జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలని ముడుపు కట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండెల నగేష్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

'దేశంలో మళ్లీ బీజేపీదే అధికారం'

మెట్‌పల్లి, జూన్, 1 : దేశ వ్యాప్తంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలను బీజేపీ గెలుపొంది మళ్లీ అధికారంలోకి వస్తుందని పార్టీ సీనియర్ నాయకుడు చింతల శ్రీకర్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతి ప్రధాన మంత్రి నరేంద్రమోదీతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు నమ్మకమన్నారు. రాష్ట్రంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, ఎంపీ ధర్మపురి అరవింద్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. దేశంలో మరింత అభివృద్ధి సాధించడానికి మోదీకి మరోసారి అవకాశం ఇచ్చేందుకు ప్రజలందరూ సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి కౌన్సిలర్ పోచయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రశంసా పత్రాల అందజేత

మెట్‌పల్లి, జూన్, 1: ఉద్యోగాలు సాధించడానికి క్రీడాకారులు సాధించిన ఫలితాలతో రిజర్వేషన్ అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహర్షి, కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డిలు అన్నారు. పట్టణంలోని విద్యార్థులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడ శిక్షకుడు మరిపల్లి కార్తీక్ ఇచ్చిన శిక్షణలో మంచి ఫలితాలు సాధించిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రీడలపై దృషి సారించి సాధించిన ఫలితాలతో భవిష్యత్తులో రాష్ట్రంలో ఉద్యోగం పొందడానికి నిర్వహించే రిజర్వేషన్‌లో రెండు శాతం కల్పిస్తారన్నారు. సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందిన క్రీడా కారులు సమయం దొరికినప్పుడు ప్రాక్టిస్ చేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గజాలి రాందాస్, కోచ్ మరిపల్లి కార్తీక్, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



భక్తులకు మంగళసూత్రం చూపుతున్న అర్చకుడు

మల్లాపూర్, జూన్, 1: మండలంలోని సాతారం గ్రామంలోని పూర్వాంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవాన్ని నిర్వహకులు ఘనంగా జరిపించారు. శనివారం హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం, అర్చనలు హారతి కార్యక్రమాలను జరిపారు. అనంతరం ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిపించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు నిర్వహకులు అన్నదానం చేపట్టారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

గొల్లపల్లి, జూన్ 1 : మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ నక్క శంకరయ్య అధ్యక్షతన జరగాల్సి ఉండగా సభ్యుల గైర్హాజర్‌తో వాయిదా పడింది. మండల సర్వసభ్య సమావేశానికి కనీసం 1/3 వంతు సభ్యులు హాజరైతేనే సమావేశం జరగాలని నిబంధనలు ఉండగా, కనీస సభ్యులు సమావేశానికి డుమ్మా కొట్టడంతో సమావేశం వాయిదా పడినట్లు ఎంపీడీవో రాంరెడ్డి తెలిపారు. సభ్యుల గైర్హాజర్‌తో కోరం లేక వాయిదా పడింది. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల పట్టింపు లేకపోవడంతోనే సభ్యులు సమావేశానికి గైర్హాజరయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమ సమస్యలను పరిష్కరిస్తారనే భ్రమలో ఉండి ఓట్లు వేయించుకుని అధికార దర్పం ప్రదర్శిస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్న ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కటి వేదికలైన మండల సర్వసభ్య సమావేశాన్ని ఉపయోగించుకోకపోవడం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు.

రేపటి నుంచి ఆర్జిత సేవలు

మల్యాల, జూన్ 1: కొండగట్టు అంజనేయస్వామి సన్నిధిలో సోమవారం నుంచి అర్జిత సేవలను పునరుద్ధరిస్తున్నట్లు ఈవో చంద్రశేఖర్ తెలిపారు. హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాల సందర్భంగా గత నెల 29 నుంచి జూన్ 1 వరకు అర్జిత సేవలు ఉండవని దేవస్థానం అధికారులు ప్రకటించగా జయంతి ముగిసినప్పటికీ భక్తుల రద్దీ కొనసాగుతుండడంతో జూన్ 2 వరకు అర్జిత సేవల నిలుపుదల పొడగించినట్లు పేర్కొన్నారు. భక్తులు గమనించి సహకరించాలని ఈవో కోరారు

సాయిబాబా గుడికి విరాళం

పెగడపల్లి, జూన్ 1 : మండలంలోని రాంబద్రునిపల్లి శ్రీవిజ యగణపతి సాయిబాబా దేవాలయానికి మండల కేంద్రానికి చెందిన బొమ్మెన సుదాకర్ శనివారం రూ. 10 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్‌రావు, పెగడపల్లి మాజీ సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, నాయకులు గంగ్ర వెంకట్‌రావు, గంగారెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ఇందిరా వనప్రభ

మెట్‌పల్లి, జూన్, 1 : రాష్ట్రంలో హరితహారం పేరుతో నాయకులు ఫొటోలకు పోజులు ఇచ్చారని, ఇందిరా వనప్రభతో సీఎం రేవం త్‌రెడ్డి పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నరని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ని సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతి రంగంలో రాష్ట్రం వెనకబడిందన్నారు. ఇందిరా వనప్రభ కార్యక్రమాన్ని కోరుట్ల నియోజక వర్గంలో పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు ఆధ్వర్యంలో మొక్కలు నాటి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వైభవంగా పెద్ద హనుమాన్ జయంతి



ధర్మపురి ప్రసన్నాంజనేయ స్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో ఉన్న భక్తులు

ధర్మపురి, జూన్ 1: ధర్మపురి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి స్వామి దేవాలయంలో ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ నేతృత్వంలో స్వామి వారలకు రుద్రాభిషేకం, మన్యుసూక్త అభిషేకం, షోడశోపచార, సుందరాకాండ పారాయణాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అంతకు ముందు వివిధ ప్రాంతాల నుంచి చేరుకున్న వేలాది మంది హనుమాన్ దీక్షాపరులు, భక్తులు పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయానికి చేరుకుని స్వామి వారలను దర్శించుకున్నారు. కొందరు దీక్షాపరులు ఆలయం వద్ద మాల విరమణ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ఉదయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని హనుమాన్ ఆలయాల్లో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు ఆలయాల్లో వేద పండితుల ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం హోమం నిర్వహించారు. అంజనేయ స్వామి చిత్ర పటాలను, విగ్రహా లకు ప్రత్యేక ఆలంకరణ నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దంపతులతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, కాంగ్రెస్ నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

కొడిమ్యాల: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు హనుమాన్‌పెద్ద జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పంచామృతాభిషేకం, చందనాభి

ఆలయాల్లో పెరిగిన భక్తుల రద్దీ

షేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు అన్నదానం చేశారు. మండలంలోని వివిద గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పూడూర్‌లో దీక్షాపరులకు మజ్జిగ ప్యాకెట్లు, పండ్లు, నీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు లింగారెడ్డి ఉన్నారు.

●మండలంలోని పూడూర్ గ్రామంలో శివ భక్త మార్కెండేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మిట్టపెల్లి రాజేశం ప్రత్యేకంగా నిర్మించిన ఆలయంలో ఆయోధ్య నుంచి తీసుక వచ్చిన శ్రీ రామ పాదుకలను ప్రతిష్టించారు.

●మండలంలోని నల్లగొండ లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు.

మల్యాల: మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అన్నీ గ్రామాల్లో గల హనుమాన్ ఆలయాల్లో భక్తులు అంజనే యస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. మల్యాలలో గల హనుమాన్ ఆలయాల్లో అన్నదానం నిర్వహించారు.

పెగడపల్లి : మండలంలో శనివారం పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు బతికెపల్లి కొచ్చెరువు గట్టు హనుమాన్ ఆలయం, రాజారాంపల్లి, కీచులాటపల్లి, వెంగళాయిపేట గ్రామాలలోని అంజన్న ఆలయాల్లో భక్తులు అధిక



బండలింగాపూర్‌లో విద్యాసాగర్‌రావు దంపతుల పూజలు

సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు కరుణాకర్‌రావు కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

మెట్‌పల్లి రూరల్: మండలంలోని బండలింగాపూర్ గ్రామ శివారులోని శ్రీగండి హనుమాన్ ఆలయంలో స్వామి పెద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు చక్రపాణి మాధవాచార్యులు ఆధ్వ



పెద్ద హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

ర్యంలో పురోహితులు చక్రపాణి శ్రీవర్ధన్, వెంకటేష్, గిరిధర్ వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, సరోజ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు జరపగా పురోహితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం నిర్వాహకులు రేండ్ల గంగాధర్, నాయకులు, భక్తులు, పాల్గొన్నారు.

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో హనుమాన్ పెద్ద జయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో స్వామి వారికి ఉదయం నంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలను పురోహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, హారతి వంటి కార్యక్రమాలను జరిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులకు నిర్వహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

వెల్గటూర్ : వెల్గటూర్ శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శనివారం పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. రోటిగూడెం శ్రీహరి మౌనస్వామి ఆధ్వర్యంలో అష్టాదశ కుండలాలచే గీతాహవన యజ్ఞం నిర్వహించారు. వెల్గటూర్ బృందం గీత పారాయణం చేశారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు ఆలయ అర్చకులు నర్సింహస్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష అభిషేక పూజలతో పాటు పంచ కుండాత్మక హనుమత్ కవచ హవనం, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం లోని శివాలయంలో శివుడికి అర్చన, అభిషేకం నిర్వహించారు. భక్తులచే అర్చనలు చేయించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన వారిని శాలువాతో సత్కరించి, స్వామి వారి చిత్ర పటం అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



ధర్మపురి గోదావరి నది వద్ద హనుమాన్ భక్తుల రద్దీ



పెగడపల్లి మండలం బతికెపల్లి అంజన్న ఆలయంలో పూజలు



వెల్గటూర్‌లో గీతా హవన యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలింపు

ధర్మపురి, జూన్ 1: ధర్మపురి శివారులో గల అక్కపెల్లి చెరువు నుంచి కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టిని తరలించారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా లక్షలాది రూపాయల విలువ గల మట్టిని ట్రాక్టర్లలో లోడు చేసి ధర్మపురి, రామయ్యపల్లె, నేరెళ్ల శివారులోని ఇటుక బట్టీ నిర్వాహకులు వందలాది ట్రిప్పులు తరలిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ కృష్ణచైతన్యను ప్రశ్నించగా ఇరిగేషన్ శాఖ అధికారుల అనుమతి ఉంటే తాను ఏమి చేయలేమని, లేకుంటే వెంటనే మట్టి తొలగింపును ఆపేస్తామని తెలిపారు. అలాగే ఇరిగేషన్ శాఖ డీఈఈ ధర్మకుమార్‌ను వివరణ కోరగా మట్టి తొలగింపు ప్రస్తుతం ఆపినట్లు తెలిపారు. ఒక వేళ రైతులకు అవసరం ఉంటే తీసుకో వచ్చని ఇరిగేషన్ శాఖ ఈఈ చెప్పినట్లు ఆయన వివరించారు. ఇదిలా ఉండగా ఆకుసాయిపల్లె, బురుదేశిపల్లె, నాగారం గ్రామాలకు చెందిన ఈజీఎస్ కూలీలు ఇదే చెరువులో తొలగిస్తున్న మట్టి ఎక్కడికి వెళుతుందనేది తెలియరావడం లేదు. ఏదిఏమైనా ఉన్నతాధికారులు స్పందించి మట్టి తొలగింపును పూర్తి స్థాయిలో ఆపి వేయించి అందుకు బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ధర్మపురి అక్కపెల్లి చెరువు నుంచి అక్రమంగా తొలగిస్తున్న మట్టి

జేఎన్టీయూ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో పేలిన ఏసీ

కొడిమ్యాల, జూన్ 1 : మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఏసీ శనివారం ఉదయం పేలింది. ఏసీ పేలటంతో మంటలు ఎగిసిపడ్డాయి. అప్రమత్తమైన బ్యాంక్ సిబ్బంది పవర్ సప్లై నిలిపి వేసి మంటలను ఆర్పారు. ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.

చికిత్స పొందుతూ గీత కార్మికుడి మృతి

తంగళ్లపల్లి, జూన్ 1: తంగళ్లపల్లి మండలం మండపల్లికి చెందిన గీత కార్మికుడు పెద్ది మల్లేశం అలియాస్ చిరంజీవి (54) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. వారం రోజుల క్రితం తంగళ్లపల్లి నుంచి మండపల్లికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. అదుపుతప్పి కిందపడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.

గాయపడిన మల్లేశంను కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అగ్నిప్రమాదం బాధాకరం : ఎమ్మెల్సీ

రాయికల్, జూన్ 1: అగ్ని ప్రమాదం జరగడం బాధాకరమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కుమ్మరిపెల్లి గ్రామంలోని కోళ్ల ఫారం అగ్ని ప్రమాదం జరుగగా శనివారం ఆయన పరిశీలించి సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజు రెడ్డి, గుర్రం మహేందర్ గౌడ్, చింతలపల్లి గంగారెడ్డి, కొయ్యడి మహిపాల్ రెడ్డి, మండ రమేష్, ప్రసాద్, జగదీశ్వర్‌రెడ్డి, రవీందర్‌పాల్గొన్నారు.



కుమ్మరిపెల్లిలో అగ్ని ప్రమాదాన్ని పరిశీలిస్తున్న జీవన్‌రెడ్డి

●రాయికల్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ కట్కం రాజేశంసులోచన తండ్రి భూపతిపూర్ గ్రామానికి చెందిన వాసాల రాజనర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబసభ్యులను, ఒడ్డెలింగాపూర్ గ్రామానికి చెందిన అను పురం హరీష్ గౌడ్ తాటి చెట్టు పైనుంచి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను జీవన్‌రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ఆర్థిక సహాయం అందజేత

కొడిమ్యాల, జూన్ 1 : మండలంలోని డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన ఒడ్నాల మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన కమలాకరన్న యువసేన అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను సరామర్శించి వారికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచు ముత్యంరెడ్డి, నాయకులు రాజు, చందు, మహిపాల్, సాయి ఉన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా సాయికృష్ణ

కోరుట్ల, జూన్ 1 : కోరుట్ల పట్టణానికి చెందిన గడ్డం సాయికృష్ణను కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా జిల్లా సేవాదళ్ చీఫ్ అర్గనైజర్ అందే మారుతి బాపూజీ శనివారం ప్రకటించినట్లు కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాయికృష్ణ పట్టణ ఎన్ఎస్‌యుఐ కార్యదర్శితో పాటు కాంగ్రెస్ పార్టీలో చురుకుగా కార్యక్రమాలను నిర్వహిస్తుండడంతో పదవి ఎంపికకు దోహద పడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి సహకారం అందించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ జిల్లా కన్వీనర్ మారుతి బాపూజీ, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, నాయకులు శేర్ నర్సరెడ్డి, కొంత రాజంలకు కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబుని కలిసిన 'మానుక'



చంద్రబాబుతో కోరుట్ల టీడీపీ ఇన్‌చార్జి మానుక ప్రవీణ్

కోరుట్ల, జూన్ 1 : తెలుగు దేశం జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నార చంద్ర బాబు నాయుడుని కోరుట్ల టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మానుక ప్రవీణ్ కుమార్ శనివారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మానుక ప్రవీణ్ స్థానికంగా ఉన్న పార్టీ పరిస్థితిని వివరించి ప్రస్తుతం నియోజకవర్గంతో పాటు జిల్లాలో చేస్తున్న కార్యక్రమాలను వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భం గా మానుక ప్రవీణ్ కుమర్‌ను చంద్రబాబు నాయడు అభినందించి పార్టీ మరింత బలపడే విధంగా చొరవ చూపాలని సూచించినట్లు తెలిపారు.

'బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం'

మెట్‌పల్లి, జూన్, 1 : బీఆర్ఎస్ పదేళ్ల హయాంలో కోరుట్ల నియోజక వర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తుల భరత్ విమర్శించారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలోని సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎంపీపీ మారు సాయిరెడ్డి కాంగ్రెస్ నాయకులపై చేసిన వాఖ్యలను ఖండించారు. సాయిరెడ్డి ఎంపీటీసీగా గెలుపొందడానికి కోండ్రికర్ల గ్రామంలోని వాగుపై బ్రిడ్జి ఏర్పాటు చేయిస్తానని మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు బాండ్ పేపర్ రాసిచ్చినా నేటికి పూర్తి కాలేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వంద రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీ పూర్తి చేయిస్తానని తెలిపిన విద్యాసాగర్ ఎందుకు పునర్ధరణ చేయించలేదన్నారు.

వరదకాలువ మట్టిపై అక్రమార్కుల కన్ను

●ప్రభుత్వ ఆదాయానికి గండి ● పట్టని అధికారులు

మెట్‌పల్లి రూరల్, జూన్, 1 : మండల పరిధిలోని పలు గ్రామాల్లోని వరద కాల్వ మట్టి అక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతున్న అడ్డుకునే వారు లేకపోవడం గమనార్హం. ప్రభుత్వానికి పైసా కట్టకుండా అక్రమార్కులు వరద కాల్వ మట్టిని తోడేస్తున్నారు. రాత్రనక, పగలనక యథేచ్ఛగా దందా కొనసాగుతోంది. ఇదంతా రాజకీయంగా పలుకుడి ఉన్న అధికార నాయకులే చేయడంతో సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో అక్రమార్కుల మట్టి దందాకు అడ్డూ, అదుపూ లేకుండా పోతోంది. నిబంధనలను తుంగలో తొక్కి జేసీబీలు పెట్టి నిరాటంకంగా కాల్వ మట్టిని తోడేస్తున్నారు. జాతీయ రహదారికి వెంట సత్తక్కపల్లి వరద కాల్వ ఉంది. జాతీయ రహదారి నుంచే రాకపోకలు సాగిస్తున్నప్పటికీ ఏ ఒక్కరూ అటువైపు కన్నెత్తి చూడటం లేదు. వరుద కాలువ వెంట ఇరువైపులా వ్యవసాయ భూములున్నాయి. రియల్ వ్యాపారులు వెంచర్లు చదును చేసేందుకు కాల్వ మట్టిని తరలిస్తున్నారు. ఇదే అదునుగా సమీపంలోని వారు ఆక్రమణలు చేస్తున్నారు. కొన్ని చోట్లయితే కాల్వ మీదుగా వెళ్లేదారి కూడా లేకుండా పోయింది. ప్రధాన వరద కాల్వ కుడివైపు కూడా ఇదే తరహా ఆక్రమణలు కొనసాగుతున్నాయి. నీటి లభ్యతతో భూముల విలువ ఏటా పెరుగుతుండటం ఆక్రమణకలకు అడ్డు లేకుండా పోయింది. ఇప్పటికే సగానికిపైగా ఖాళీ అయింది. అయినా పట్టించుకున్న అధికారి లేదు.

రైతుల పొలాల పేరుతో...

మండలంలోని వరద కాల్వ వెంటా ఉన్న వ్యవసాయ పొలాలకు వర్షపు నీటితో ఇబ్బందులు పడుతున్నమని ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమా ర్కులు పెద్దఎత్తున్న తరలిస్తున్నారు. మండలంలోని సత్తక్కపల్లి, రాజేశ్వరరావు పేట, విట్టంపేట, రామలచ్చక్కపే గ్రామాల్లోని వరద కాలువ పరీవాహక ప్రాంతం నుంచి కొన్ని రోజులుగా వందలాది ట్రిప్పుల మట్టిని కొందరు మాయం చేస్తున్నారు. పొలాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వ్యక్తిగత అవసరాలకు, ప్రభుత్వ పనులకని నమ్మించి బయట ఒక్కో ట్రిప్పును రూ. 1000 నుంచి 1500 వరకలు అమ్ముకుంటున్నారు. ఇలా పలు గ్రామాల్లోని కాల్వ మట్టి అక్రమార్కు లకు వరంగా మారింది. సత్తక్కపల్లి శివారులోని వరద కాల్వ మట్టికి అనుమతిని తీసుకోకుండా దొడ్డిదారిన జేసీబీల సహాయంతో ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. మరి కొన్ని గ్రామాల్లో అక్రమంగా తరలిస్తున్న మట్టి దందాకు నాయకుల పలుకుబడితో ఆయా శాఖల అధికారుల్ని తవ్వకాల దరిదాపుల్లోకి రాకుండా చూసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

●అధికారుల వ్యవహార శైలిపై అనుమానాలు

ఆయా శాఖల అధికారులు తమ ముందు నుంచే మట్టి తరలుతుంటే కనీసం పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వర్షాకాలం సమీపించడంతో ఎక్కడికక్కడే అందినకాడికి మట్టిని తీసే పనిలో వ్యాపారులు బిజీ అయ్యారు. ముఖ్యంగా రియల్ వ్యాపారస్థులు భూమి చదును చేసి వెంచర్లు వేయడానికి మట్టిని తరలిస్తున్నారు. మట్టిని తరలించడానికి అక్రమ వ్యాపరస్థులు ఎక్కడికక్కడే గ్రామ పెద్దలను మచ్చిక చేసుకుని తోడేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది. కొన్నిచోట్ల పేరుకే అనుమతి తీసుకున్నామని పత్రాల్ని చూపిస్తూ అంతకు పదింతలు దోచుకెళ్తరనే ఆరోపణలున్నాయి. అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టి సహజ సంపద, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.



సత్తక్కపల్లి వరదకాల్వ వద్ద ట్రాక్టర్లలో నింపుతున్న మట్టి

ఎవరికీ అనుమతి ఇవ్వలేదు

వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ, మెట్‌పల్లి

సత్తక్కపల్లి వరద కాల్వ నుంచి మట్టిని తీయడానికి ప్రస్తుతం ఎవరికీ అనుమతులు జారీ చేయలేదు. రైతుల పొలాలకు ఇబ్బందిగా ఉన్న మట్టిని తొలగిస్తున్నట్లు రైతులు తెలిపారు. ఇతర పనులకు మట్టిని తరలించడానికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. అక్రమంగా వరద కాల్వ నుంచి ఎవరైనా మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.